ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మే 23: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో నూతనంగా నిర్మించిన మహంకాళి దేవాలయ ఉత్సవ కార్యక్రమంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని పూజలు చేశారు. గ్రామంలో జరుగుతున్న దుర్గామాత దేవాలయ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి గ్రానైట్ అందజేత

హరీశ్‌రావు అందజేసిన గ్రానైట్‌ను చూపుతున్న సంఘం సభ్యులు, నాయకులు

నంగునూరు, మే 23: మండల పరిధిలోని సిద్దన్నపేటలోని రజకుల కులదైవమైన మాడేలయ్య దేవాలయానికి 1600 ఫీట్ల గ్రానైట్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు బెదురు తిరుపతి, కత్తుల జనార్దన్‌రెడ్డి, వంగర మల్లారెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, బండి మల్లేశ్, బెదురు మల్లేశం, అనరాజుల పరశురాములు, బండి నరసింహులు, సురేశ్, శీను, మల్లేశం, తిరుపతి, మల్లేశం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఎండీ షఫీయోద్దీన్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మిరుదొడ్డి, మే 23: 'నమస్తే తెలంగాణ' దినపత్రిక తొగుట రిపోర్టర్ ఎండీ షఫియోద్దీన్ వివాహం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని శోభ వేదిక ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ తొగుట, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, జీడిపల్లి రవి, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య తదితరులు ఉన్నారు.

వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకిలో నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, మే 23: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గొర్ల అంజయ్య కుమార్తె, బెజ్జంకికి చెందిన కల్లూరి అజయ్ సోదరిల వివాహానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, తిరుపతిరెడ్డి, మల్లేశం, శ్రీధర్, నరేశ్, రమేశ్, మోహన్, రాజు, తిరుపతి తదితరులున్నారు.

ఆర్తిని అభినందించిన కలెక్టర్

ఆర్తిని అభినందిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, మే 23: హైదరాబాద్‌లో జరిగిన మిస్ తెలంగాణ పోటీలలో మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ మిస్ ఫోటోజెనిక్ విభాగంలో విజేతగా నిలిచిన అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన తుమ్మల ఆర్తిని కలెక్టర్ మనుచౌదరి అభినందించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ మనుచౌదరిని ఆర్తి తన కుటుంబ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్తిని శాలువాతో సన్మానించారు.

కలెక్టర్‌ను కలిసిన ఏసీపీ

సిద్దిపేట, మే 23: సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఇంటలిజెంట్ ఏసీపీగా విధులు నిర్వహించి బదిలీపై జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డికి కలెక్టర్ మనుచౌదరి శుభాకాంక్షలు తెలిపారు.

తాటిచెట్లను నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

చేర్యాల, మే 23: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో కల్లు పారే(పండుతాళ్ళు)తాటి చెట్లను నరికినవారిపై కేసు నమోదు చేయాలని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బైరాన్‌పల్లి కల్లు గీత కార్మికులతో కలిసి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆబ్కారీ ఎస్ఐలు సురేష్, సువర్ణలకు ఫిర్యాదు చేశారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బైరాన్‌పల్లిలో 50 కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, తాటిచెట్లను నరికి వేయడం వల్ల గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతీశారన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్, నర్సింహులు, కనకయ్య, రామస్వామి, రమేష్, రాములు, రమేష్, కనకయ్య, వేణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో వేలం పాటలు

- మూడు టెండర్లు ఖరారు, మరిన్ని వాయిదా

టెండర్లు నిర్వహిస్తున్న ఆలయ ఈవో

చేర్యాల, మే 23: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయానికి సంబంధించిన వివిధ విభాగాలకు చెందిన టెండర్లను శుక్రవారం ఆలయ ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో, దేవాదాయశాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో జరిగాయి. దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకోవడానికి, ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరిముక్కలు, మొక్కుబడి వస్త్రాలు, ఒడిబియ్యం, పసుపు పోగు చేసుకోవడానికి, కోరమీసాలు, ఇతర మొక్కుబడి వస్తువుల విక్రయానికి, పాదరక్షలు, లగేజీ భద్రపర్చుకోవడానికి, టాయిలెట్స్ బ్లాకులు నిర్వహించుకోవడానికి, ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద వస్త్రాలు, ఒడిబియ్యం పోగు చేసుకోవడానికి ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కూల్‌డ్రింక్స్, పూజా సామగ్రి విక్రయాలకు లైసెన్స్ హక్కులకు బహిరంగ వేలం నిర్వహించారు. ప్రసాదాల తయారీ, ప్యాకింగ్ నిర్వహణ, పులిహోర ప్రసాదం, రవ్వకేసరి ప్రసాదం, కూరగాయలు, పాలు పెరుగు సరఫరా చేసేందుకు సీల్డు టెండర్లు నిర్వహించారు. పూలదండలు సరఫరా, ఫొటోలు, వీడియో తీసే సిల్డు టెండర్లు మినహా మిగిలిన బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లకు మొత్తం 34మంది టెండర్లు వేసి వేలంపాటలో పాల్గొన్నారు. పాదరక్షలు, లగేజీ భద్రపరిచే హక్కులకు రూ.15లక్షలకు కొమురవెల్లికి చెందిన సనాది కరుణాకర్, ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద వస్త్రాలు, ఒడిబియ్యం పోగు చేసుకునే హక్కులకు రూ.18లక్షల 30వేలకు సనాది వెంకటేష్ టెండరు దక్కించుకున్నారు. అలాగే కూరగాయలు సరఫరా చేసే హక్కుకోసం చల్లా మౌనిక తక్కువ ధరకులకు సరఫరా చేసేందుకు సీల్డు టెండర్లు వేసి హక్కు దక్కించుకున్నారు. మిగిలిన టెండర్లకు ఆలయ అధికారులు ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంతో వాయిదా వేశారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పాలక మండలి సభ్యులు శ్రీనివాస్, అంజిరెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి



శ్రీకృష్ణ యాదవ సంఘం పంక్షన్ నూతన పాలకవర్గం సభ్యులను అభినందిస్తున్న హరీశ్‌రావు

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గుర్రాలగొంది రెడ్డి సంఘం సభ్యులు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ నూతన పాలకవర్గాన్ని అభినందించిన హరీశ్‌రావు

సిద్దిపేట, మే 23: యాదవ సమాజ శ్రేయస్సుకు శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ నూతన పాలకవర్గం సభ్యులు పాటుపడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ నూతన పాలకవర్గం ఇటీవల ఎన్నుకున్నారు. పాలకవర్గ సభ్యులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్‌ను రూ.2కోట్లు వెచ్చించి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిర్మించుకున్నామన్నారు. యాదవ సమాజానికి ఫంక్షన్ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యాదవ కుటుంబాల్లో ఉన్నత విద్యనభ్యసించే పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో పాలకవర్గం ముందుండాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షులు బైరి రాములు, కార్యవర్గాన్ని ఆయన శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, ఐలయ్య యాదవ్, గంధం రాజు తదితరులు ఉన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం...

నారాయణరావు పేట మండలం గుర్రాలగొంది లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి వచ్చేనెల 1వ తేదీవరకు నిర్వహించే మహంకాళి దేవాలయ ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును ఉత్సవ నిర్వాహకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో గ్రామ రెడ్డి సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సిద్దిపేట, మే 23: జిల్లాలో ఆయిల్ పామ్ సాగులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యతనిస్తుందని, జిల్లాకు ఇచ్చిన 6500ఎకరాల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రూ. 300కోట్లతో నిర్మాణం చేపడుతున్న ఆయిల్ పామ్ కర్మాగారం త్వరలో పూర్తవుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ఆయిల్‌పామ్ సాగుతో కలిగే లాభాలను రైతులకు వివరించాలని సూచించారు. ఇందుకు రైతులను ఎంపిక చేయడం, డీడీ కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం పక్రియను వెంటవెంటనే పూర్తి చేయలన్నారు. సమావేశంలో టీజీ ఆయిల్ ఫెడ్ ఓఎస్‌డి(ప్లాంటేషన్) కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సరస్వతీ పుష్కరాలకు కొమురవెల్లి మల్లన్న లడ్డూలు

సరస్వతి పుష్కరాలకు పంపిస్తున్న లడ్డూలు

చేర్యాల, మే 23: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారి ప్రసాదాన్ని కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలలో భక్తులకు పంపిణీ చేస్తున్నారు. దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం మల్లన్న లడ్డూ ప్రసాదాన్ని ప్యాక్ చేసి ప్రత్యేక వాహనాల్లో కాళేశ్వరం తరలించారు. 30వేల లడ్డూలను మల్లన్న ఆలయ అధికారులు సరస్వతీ పుష్కరాలకు పంపినట్లు అధికారులు తెలిపారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి లడ్డూ ప్రసాదం ఎంతో ప్రాచుర్యం పొందగా, లడ్డూలను పుష్కరాలకు వచ్చే భక్తులకు అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

సైబర్ నేరాలపై పట్ల జాగ్రత్తగా ఉండాలి

హుస్నాబాద్‌టౌన్: సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హుస్నాబాద్‌టౌన్, మే 23: సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హుస్నాబాద్ ఏఎస్సై మణెమ్మ సూచించారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు పలు విషయాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి తదితర మత్తు పదార్థాలు, ఈవీటి జింగ్ తదితర చట్టాల గురించి వారికి వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేస్తే ఎలాంటి వివరాలను చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో షీటీమ్ బృందం సభ్యులు మణెమ్మ, సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చేర్యాల, మే 23: రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం కోరారు. హుస్నాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాను అవసరానికి ఉపయోగించుకోవాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. ఆయన వెంట సీఐ శ్రీను, చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ సమత, కొమురవెల్లి ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

వర్గల్: గౌరారంలోని ఓ కంపెనీలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

వర్గల్, మే 23: రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసకుంటామని జిల్లా డీఏవో రాధిక హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గౌరారంలో గల ఓ కంపెనీలో టాస్క్‌ఫోర్స్ బృందం, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విత్తన ఉత్పత్తి, శుద్ధీకరణ, ప్యాకింగ్, నాణ్యత, డేట్ఎక్స్‌పైరీ, ప్యాకింగ్ సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం ఏడీఏ మల్లయ్య, వర్గల్ ఏఈవో శేషశయనలతో కలిసి మాట్లాడుతూ నకిలీ విత్తన విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఏ విత్తన కంపెనీవారైనా రైతులను మోసం చేయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ములుగు, మే 23: కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి రాధిక అన్నారు. మండల కేంద్రం ములుగులోని విత్తన ఉత్పత్తి పరిశ్రమలలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి విత్తనశుద్ధి నాణ్యత, ఉత్పత్తి, లాట్‌నంబర్లు, తదితర అంశాలను పరిశీలించారు. రాధిక మాట్లాడుతూ నాణ్యతలేని నాసిరకం విత్తనాలను ఎవరైనా ఉత్పత్తి చేసినా, విక్రయించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. లాభాపేక్షను ఆశించకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. ఏడీఏ మల్లయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, ఏఈవో పృథ్వీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట టౌన్, మే 23: నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్ సీఐలు వాసుదేవరావు, ఉపేందర్‌లు హెచ్చరించారు. స్టేషన్ల సర్కిల్ పరిధిలోని సీడ్స్, ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని ఎరువుల స్టాక్‌ను రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, కాలంచెల్లిన విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఎక్కడైనా నకిలీ పురుగుల మందులు, విత్తనాలు విక్రయిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు: రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో రాధిక

రికార్డులను సీజ్ చేసిన డీఎల్పీవో

రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో

నంగునూరు, మే 23: మండలంలోని గట్లమాల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం డీఎల్పీవో మల్లికార్జున్‌రెడ్డి తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, పంచాయతీ నిధులపై ఆయన ఆరా తీశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటి పన్నులు జమ చేయడంలో జరిగిన అవకతవకలపై పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం. ఇంటి పన్నులు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేయడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను సీజ్ చేసి తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. డీఎల్పీవో వెంట కార్యాలయ సూపరింటెండెంట్, ఇన్‌చార్జి ఎంపీవో ప్రభాకర్‌రావు ఉన్నారు.

ధాన్యం.. దయనీయం

లింగారెడ్డిపల్లిలో పది రోజుల నుండి వర్షంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే తేమ శాతం రావడం లేదని అధికారులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. వారం రోజులుగా మండల కేంద్రమైన చిన్నకోడూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, యార్డు ఎదుట రోడ్డులో ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షంతో తడిసిపోయిందని తెలిపారు. ధాన్యం కుప్పల దగ్గర రోజుల తరబడి కాపలా ఉంటున్నామని వారు తెలిపారు. ఈ మార్కెట్ యార్డు లో రైతులు పడుతున్న ఇబ్బందులను 'నమస్తే తెలంగాణ' కెమెరా క్లిక్‌మనిపించింది.

-నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్, సిద్దిపేట, మే 23

రైతుల నుంచి చివరి గింజ వరకూ కొనాలి

- రైతు సంఘాల సమాఖ్య డిమాండ్

సిద్దిపేట టౌన్: మాట్లాడుతున్న రైతు సంఘాల నేతలు

సిద్దిపేట టౌన్, మే 23: రైతుల నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. సిద్దిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రావిపల్లి శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని జిల్లాల్లో ఐకేపీ కేంద్రాలను మూసివేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని మూసివేసిన కేంద్రాలను తెరిపించాలని కోరారు. సమావేశంలో సంఘం నేతలు భైరవరెడ్డి, రంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

గజ్వేల్, మే 23: రైతులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వచేసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నాడాయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సరిపడా గన్నీ బ్యాగులు, లారీలను ఏర్పాటు చేయాలని, రైతులను మోసం చేస్తున్న మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లోని కొనుగోలు కేంద్రంలో వడ్ల తేమ 11శాతం ఉన్న వడ్లను తడిచిన సంచుల్లో నింపి 43కిలోలకు తూకం వేశారన్నారు. అవే బ్యాగులు మిల్లుకు తరలించిన తరువాత సంచికి రెండు కిలోల చొప్పున తూకం తగ్గించారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులకు మోసం చేస్తున్న మిల్లు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు స్వామి, రంగారెడ్డి, కనకయ్యలు పాల్గొన్నారు.

కన్న పేగును కడతేర్చిన తల్లి

- గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు పోలీసులకు కట్టు కథ..
- చివరకు బావిలో పడిసి హతమార్చినట్లు ఒప్పుకున్న వైనం

వివరాలను వెల్లడిస్తున్న దుబ్బాక సీఐ శ్రీనివాస్, పక్కన ఎస్సై గంగరాజు

దుబ్బాక, మే 23: నవమాసాలు మోసి కని పెంచిన కన్న తల్లే హంతకురాలిగా మారింది. ముక్కుపచ్చలారని పసికందును బావిలో పడేసి మాతృత్వానికి మాయని మచ్చ తెచ్చింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పన పల్లిలో రెండు నెలల పసికందు అపహరణ మిస్టరీ వీడింది. కన్న తల్లే పసికందును హత మార్చినట్లు పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించింది. వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగల శ్రీమాన్ మూడేండ్ల కిందట నంగునూరు మండలం నర్మేట్ట గ్రామానికి చెందిన కవితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెండ్లి తర్వాత వీరి మధ్య తరచూ గొడవలు నెలకొన్నాయి. ఆర్థిక అవసరాల కోసం నేరాలకు పాల్పడిన శ్రీమాన్ రెండు సార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. వీరికి రెండు నెలల కిందట కుమారుడు జన్మించాడు. పుల్లూరులో శ్రీమాన్ తల్లిదండ్రులు , కవిత మధ్య గొడవలు నెలకొన్నాయి. పదిరోజుల కిందట తన బంధువైన దుబ్బాక మండలం అప్పనపల్లిలో గ్యార ఎల్లవ్వ ఇంట్లో ఓ గదిని అద్దెకు తీసుకుని శ్రీమాన్ తన భార్య కవిత, బాబుతో కలిసి నివసిస్తున్నాడు. ఈనెల 17న శ్రీమాన్ మిరుదొడ్డి మండలం రుద్రారంలోని తన సోదరి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో శ్రీమాన్‌తో వివాహం, వారి కుటుంబీకుల వైఖరి నచ్చక కవిత మానసికంగా ఆందోళన చెందింది. ఈ నెల 21న ఇంట్లో ఎవరూ లేని సమయంలో కవిత తన రెండు నెలల కుమారుడిని తీసుకుని గ్రామ శివారులో ఉన్న పాడుబడ్డ బావిలో పడేసి హతమార్చింది. అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంట్లోకి వచ్చి పసికందును అపహరించినట్లు చిత్రీకరించింది. ఈ విషయంపై భర్త శ్రీమాన్‌తో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కవిత వైఖరిపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను విచారించగా తానే కుమారుడిని హతమార్చినట్లు ఒప్పుకుంది. బావిలో పడేసిన బాలుడిని అగ్నిమాపక సిబ్బంది సహాయంతో బయటకు తీసి పోస్టుమార్టం కోసం దుబ్బాక సర్కారు దవాఖానకు తరలించారు. కవితను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు.

నీటి సమస్యపై గ్రామస్తుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కోహెడ, మే 23: గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండ పరిధిలోని ఆరెపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు గ్రామానికి చేరుకోగా, వాటర్‌మెన్ తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్తులు తెలిపారు. దీంతో నీళ్ల ట్యాంకు వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సక్రమంగా తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

సీపీని కలిసిన ఏసీపీ

సిద్దిపేట టౌన్, మే 23: సిద్దిపేట ఏసీపీగా బాధ్యతలను స్వీకరించిన రవీందర్‌రెడ్డి శుక్రవారం సీపీ అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు. గంజాయి రహిత జిల్లా రూపకల్పనే లక్ష్యంగా పనిచేయాలని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట మైన నిఘా ఏర్పాటు చేయాలని ఆయనకు సీపీ సూచించారు.

అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు

కోహెడ, మే 23: రైతులకు అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు ఉన్నాయని ఏవో శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. 70 కిలోల జనుము, 100 కిలోల జీలుగ విత్తనాలకు 50 శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. డీసీఎంఎస్ ఆగ్రో సెంటర్లలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయిన, జనుము